కథావేదిక

# బాబాని చూపించవా?

**- స్వాతి**

అది బెంగుళూరులోని భగవాన్ శ్రీ సత్యసాయిబాబాగారి ఆశ్రమం- బృందావనం. బయిటి ప్రపంచములోని రొద- కార్లు, బస్సులు, మనుష్యులు, దుకాణాలు, వ్యాపారాలు- ఈ గంద రగోళం నుండి ఆశ్రమం గేటులోకి అడుగుపెట్టగానే స్వర్గంలోకి ప్రవేశించినట్లనిపించింది. కనుచూపుమేర దుమ్ము, ధూళి కనపడని చదునైన రోడ్లు, పచ్చని చెట్లు- అతిథులను రారామ్మని పిలిచి ఆహ్వానించే కొమ్మలు, రెమ్మలు, సమ్మోహనంగా విచ్చుకొని మందహాసాన్ని అందించే పువ్వులు- హృదయాన్ని తాకి పులకింపచేసే చల్లని మలయమారుతం- ఇదేనేమో దైవస్పర్శ అంటే- ఇదే దైవానుభూతి- అని అనిపించింది. అప్రయత్నంగా దేవులపల్లి గేయం నా గొంతులో సన్నగా పలికింది- ''ఆకులో ఆకునై- పూవులో పూవునై- కొమ్మలో కొమ్మనై- నునులేత రెమ్మనై- ఈ అడవీ దాగిపోనా- ఎటులయినా ఇచటనే ఆగిపోనా?'' సన్నగా ఆలాపిస్తూ ఎర్రమందారాన్ని సున్నితంగా చేతితో తాకాను. ఇంతలోకి వాచ్‌మన్ గేటు దగ్గర నుండి పరిగెత్తుకొనివచ్చి ''ఏయ్ అమ్మాయ్? పువ్వులు కోస్తున్నావా?'' అంటూ గద్దించాడు. షాక్ కొట్టినట్టు వెంటనే చెయ్యి వెనక్కి తీసుకున్నాను. ''నేను కోయటం లేదు బాబూ'' అన్నాను.

''చేతిలో పువ్వు పెట్టుకొని కొయ్యటంలేదని అంటావేమిటి? నేను చూస్తూనే ఉన్నాను'' అని హెచ్చరించి వెళ్లిపోయాడు. నా మనసుకి ముల్లు గుచ్చుకున్నట్టయింది.

ఎటువెళ్లాలో తెలియక నేరుగా నడుస్తున్నాను. తెల్లడ్రెస్సు వేసుకున్న ఒకాయన నావైపుకే గబగబా అడుగులువేస్తూ వస్తున్నాడు. ఈయన కూడా నన్ను కోప్పడతాడా? నా కాళ్లలో నుంచి వణుకు పుట్టుకొచ్చింది. అడుగు తడబడింది. అక్కడే నిల్చుండిపోయాను. ఆయన నా దగ్గరగా వచ్చి ''ఏయ్? ఎవరు నువ్వు?'' అని అడిగాడు. నేను వినమ్రంగా 'సాయిరామ్' చెప్పి ''నేను పుట్టపర్తి నుండి వచ్చానండి. అక్కడ- యిక్కడ..'' నాకు మాట సరిగ్గా రాలేదు.

''నీ ఇష్టం వచ్చినట్టు ఎక్కడికంటే అక్కడకి రాకూడదు. వార్డెనుగారిని కలుసుకొని ఆయన చూపించిన చోటికి వెళ్లాలి. అసలు ఇటెందుకు వచ్చావు?''

''సార్ నేను పర్తిలో సేవాదత్త వాలెంటయర్ని. అదే- పర్తి మాసపత్రికకు ఎడిటరయిన సూజన్ నన్ను ఇక్కడికి పంపించింది. క్రిసుమసు ప్రత్యేక సంచికకు కొంచము మెటీరియలు సేకరించమన్నది. నేను జర్నలిజంలో డిప్లొమా పొందాను. ఇక్కడి పొరీసు డెలిగేట్సును ఇంటర్వ్యూ చేద్దామని వచ్చానండి. గెస్ట్‌హౌస్ బి 2 గది సూజను స్వంతము కదండీ- తనకు అస్వస్థతగా ఉన్నదని నన్ను పంపింది. ఇక్కడ మూడు రోజులుండవచ్చునని తన గది తాళపు చెవి నాకిచ్చిందండీ-''

''దానికి కూడా వార్డెను పర్మిషను తీసుకోవాలి. ఇక్కడ ఆశ్రమం రూల్సు పాటించాలి.''

''అయితే వార్డెను గారెక్కడ ఉంటారో చెప్పండి. పర్మిషను తీసుకుంటాను.''

''నేనే వార్డెన్ని. నీ ఐడెంటిటీ కార్డు చూపించు.''

''అందుకేనాండీ ఇంతగా కోప్పడుతున్నారు?'' అంటూ సూజన్ ఇచ్చిన లెటరు నా కార్డ్‌నూ ఆయనకు చూపించాను.

''మర్యాదగా మాట్లాడటము నేర్చుకో. ఆశ్రమం రూల్సు అక్కడ బోర్డుమీద వ్రాసి ఉంటాయి. వాటి ప్రకారం నడచుకో. అదుగో అటువెళితే గెస్ట్‌హౌస్ వస్తుంది'' అని కరుకుగా చెప్పి ఎటోవెళ్లిపోయాడు.

నా సంతోషమంతా ఎగిరిపోయి మనసు వికలమయిపోయింది. హాయైన అనుభూతి తరువాత ఈ కరుకుదనమేమిటి?- డిసిప్లిన్- ఆ గేటు నుండి ప్రవేశించు- ఎడమవైపుకు నడువు- అడుగువేసే ముందు పర్మిషను తీసుకో- ఇదేనా భగవంతుడిని చేరుకునే మార్గము? బాహ్యమయిన నడవడిక ముఖ్యమా లేక మనసులోని అనుభూతి ముఖ్యమా?

గెస్టుహవుస్ చేరుకున్నాను. అక్కడ రూల్సు పట్టీ వ్రాసి ఉంది. ''నిశ్శబ్దంగా ఉండవలెను. రాత్రి 9 గంటల తరువాత దీపాలు వెలగకూడదు. నిద్రపోవాలి. ఒకరి గదిలోకి మరొకరు వెళ్లి డిస్టర్బ్ చేయకూడదు. దర్శనానికి స్నానాదులు ముగించి గంట ముందరగా సాయిరమేష్ హాలును చేరు...''

అన్ని విషయాలు జాగ్రత్తగా నోట్‌చేసు...

గది తలుపు తెరుచుకొని చీపురుతో ... పక్క పరచుకున్నాను. ఆకలిగా ఉంది. ... పండూ కాస్త బ్రెడ్డూ తెచ్చుకున్నాను. ... మంచినీళ్లు తాగాను. ఆకలి తీరలేదు. ... పోయింది. ఎక్కడికీ వెళ్లకూడదు. పక్కవా... రించకూడదు. అట్లాగే పడుకున్నాను. ... లేదు.

ఎదురుగా నిలువెత్తు స్వామి పటము ... చింది. నమస్కరించి నా సందేహము తీర్చ... గాను. స్వామిని చూస్తూ నిలబడ్డాను. ఆయ... క్షంగా నా ఎదుట నిలిచారు. నా సందేహాల... నోటితో అడగలేదు. కాని స్వామిని చూస్తుం... టొకటిగా నా ప్రశ్నలకు సమాధానం దొరికిం... సుతో అనుభూతి పొందటము గొప్ప విష... కాని బాహ్య ప్రవర్తనలో డిసిప్లిను కూడా అవ... మనము నలుగురిలో ఉన్నాము కాబట్టి ఇత... ఇబ్బంది కలిగించకుండా నడచుకోవాలి. క్రమ... అనగా చక్కని నియమమును అనుసరించ... ''నశ్రేయో నియమం వినా'' నియమం ... శ్రేయస్సు లేదు. క్రమశిక్షణ లేక దైవత్వం ... చదు.

''ఎట్టి విద్యలు జగతిని ఎరుగనట్టి
పక్షిజాతులు మృగములుపరమమైన
నియమమును బూని జీవించనేర్చియుండ
తెలివి గల్గిన నరునకు ఈ తెలివిలేదే?''

మనము ఒక సిస్టమును ఏర్పరచుకున్నా... దానిని అనుసరించటము అందరికీ విధాయ... మనిషికి శరీరము కావాలి ఆత్మా కావాలి. ఈ రెం... ఉంటేనే మనిషవుతాడు. దైవానుభూతి పొంద... తాను గొప్పవాడనని విర్రవీగి కట్టుబాట్లను పాటి... పోతే సమాజం అల్లకల్లోలమవుతుంది. అహ... ముంటే దైవాన్ని చేరుకోలేము. అట్లా అని కే... డిసిప్లను పాటిస్తూ మనసు పెట్టక బాహ్య... క్రతువులు చేస్తూ ఆడంబరాన్ని ప్రకటిస్తే ... దక్కదు. ఎవరికి వారు తామే గొప్పవారమని ... గటం అవివేకం- అజ్ఞానం స్వామి నోటి నుండి ... వడిన ఈ సందేశముతో అల్లకల్లోలంగా ఉ... మనసు స్వాంతనమయింది. ఎప్పుడు నిద్రప... తెలియదు.

అర్ధరాత్రి ఎక్కడినుండో గడియారం ... గంటలు కొట్టటము వినిపించింది. నా గది ... టకటకా కొట్టిన శబ్దం. ఇంతరాత్రి ... ఉంటారు? నాకెవ్వరూ తెలియదే? రాత్రి 9 ... తరువాత దీపాలు ఆర్పి ఎవరి గదుల... ఉండాలన్నారు కదా? మళ్లీ టకటకామ... కొట్టారు. తలుపు తీయటానికి భయ... ఊరుకున్నాను. మూడవసారి ఎవరో తలు... టట్టు కొట్టారు. వార్డెనుగారు అందరిచేత ...

పాటింప చేస్తారుకదా! మరి ఇదేమిటి? విధలేక తలుపు తీశాను. ఎదురుగా వెక్కివెక్కి ఏడుస్తూ-ఎక్కులను దిగమింగుతూ ఒక శోకమూర్తి నిలబడింది. ''రామ్మా లోపలికి'' అని పిలిచి తలుపు గడియపెట్టాను.

''ఎవరమ్మానీవు? ఎందుకేడుస్తున్నావు?'' అనునయంగా అడిగాను.



''నాది ఈదగ్గిర పల్లెటూరమ్మా. నాకిద్దరు పిల్లలు. మాఆయన పనిలోకి వెళ్లి మూడు రోజులయిందమ్మా. ఇంటికి రాలేదు. పెళ్లాం పిల్లలిని వదిలి ఎక్కడికెళ్లాడే? నాకు అన్నం నోట్లోకి పోవటంలేదు. మూడేళ్ల పిల్లను పక్కవాళ్లకు ఒప్పజెప్పి ఈ చంటాడిని తీసుకొని సామి దగ్గరకొచ్చాను. నాకు ఇక్కడ ఎవ్వరూ తెలియదు. ఈ పక్కగదిలో ముసలామె ఈ రాత్రికి పడుకోమని ఇంత చోటిచ్చింది. అమ్మా! నీవు నాకు సామి దర్శనం ఇప్పిస్తావా?''

నాకు నోటమాట రాలేదు. నేనేమిటి? ఈమెకు దర్శనం ఇప్పించటమేమిటి? నేను గేటులోకి అడుగుపెట్టినప్పటి నుంచి అందరిచేత చీవాట్లు తిన్న దాన్ని. నేనేం చేయగలను? కాని హిస్టీరికల్‌గా ఉన్న ఆమెకు ఏదో నచ్చజెప్పి పంపించాలి.

''అమ్మా! నీకు స్వామి దర్శనము రెండు మూడు రోజులలో అవుతుంది. కాస్త ఓపిక పట్టాలి.''

''రెండు మూడు రోజులే? రేపే నీవు దర్శనం ఇప్పిస్తే నేను యింటికెళ్లిపోతాను. ఒకవేళ మా ఆయన వచ్చాడేమో? నీవు మరిచిపోకు. నాకు తప్పకుండా రేపే దర్శనము ఇప్పించు.'' అంటూ నామీద నమ్మకముంచి వెళ్లిపోయింది.

నాకు మళ్లీ నిద్రపట్టలేదు. భర్త యింటికి రెండు మూడు రోజులు రాకపోతే ఇంత హంగామా చేస్తుందేమిటి? వెర్రెత్తినట్టు యిల్లు వదిలి పిల్లను యింకొకళ్లకు వప్పజెప్పి స్వామి దగ్గరకు పరిగెత్తుకొచ్చిందేమిటి?... నా అయిదవయేట అమ్మా నాన్నా చచ్చిపోయిందగ్గర నుండీ మామయ్యా అత్తయల దగ్గర పెరిగాను. ఇంటి పనంతా చేసి అత్తయ్యకు అన్నీ అమర్చి స్కూలికి వెళ్లేదాన్ని. మామయ్య ఒక్కోసారి ఏదో పనిమీద పది పదిహేను రోజులు బయిటికి వెళ్లేవాడు. ఆయన ఎప్పుడు వస్తాడే మా అత్త ఎప్పుడూ పట్టించుకునేది కాదు. నాకు పదహారేళ్లు వచ్చినప్పటి నుండీ మామయ్య నాతో మాట్లాడితే అత్తయ్య నసపెట్టేది. ఒకరోజు నేను స్కూలి నుంచి తొందరగా వచ్చాను. ఇంటికెవరో వచ్చారు. మామయ్యతో మాట్లాడుతూంటే నేను బయటే నిలబడిపోయాను. ఆయన ఏం మాట్లాడాడో నాకు తెలియదు కాని మామయ్య మాత్రం కస్సుని యింతెత్తున లేచాడు. ''మీకేమండీ! అందరూ సలహాలు బాగానే ఇస్తారు. మా అవస్థలు ఎవరికి తెలుస్తాయి? ఆ మొండి పిల్లను పెట్టుకొని మేమెన్నిపాట్లు పడుతున్నామో ఆ భగవంతుడికెరుక? అయినా ఇది చెయ్యలేదు అది చెయ్యలేదు అని అడగటానికి అసలు మీరెవరండీ?''

''నేనెవరా? చచ్చిపోయిన రామచంద్రరావు స్నేహితుడిని. పిల్లను ఆస్థిని నాకు అప్పగిస్తానంటే నీవే ఆపేక్ష ఒలకబోసి అమ్మాయిని తెచ్చుకున్నావు. ఇప్పుడు వెట్టిచాకిరీ చేయిస్తున్నావు. మంచి బట్టలయినా ఇవ్వవు. దాని ఆస్థి కైవసం చేసుకున్నావు.''


''ఓహ్! అయితే నీవు ఆస్థిమీద కన్నువేసి దాని తరపున వకాల్తా పుచ్చుకున్నావన్నమాట. ఏమయినా ఆ పిల్లకు ఆస్థికీ నేనే లీగల్ గార్డియన్ను. నీవెవడివోయ్ నన్నడగటానికి?''

''బాబూ! ఎరక్కపోయి వచ్చాను. రాముడి స్నేహాన్ని మరిచిపోలేక యిటొచ్చాను కాని నీలా ఆస్థికి ఆశపడికాదు.''

''కాకుంటే ఎందుకొచ్చావ్? గెటవుట్.''

ఆయనెవరో నావంక చూడనయినా చూడకుండా తలకాయ వంచుకొని వెళ్లిపోయాడు. నాకేదో ఆస్థి ఉన్నట్టు అది మామయ్య చేతిలో ఉన్నట్టు అర్థమయింది.

''ఏమిటి మామయ్యా! ఆ వచ్చినాయన ఎవరూ? ఏమిటీ ఆస్థి అంటున్నాడు?'' అని అడిగాను.



## రమేష్ మీద కామెంట్స్



ఒకప్పుడు ఆగిపోయిన సినిమా షూటింగ్ మళ్లీ మొదలయింది. ఆ సినిమా పేరు 'భూలోక వీరుడు'. అందులో హీరో సూపర్‌స్టార్ కృష్ణ కొడుకు రమేష్ బాబు. ఆగిపోయిన ఒక సినిమా షూటింగ్ మళ్లీ మొదలు కావడంతో ఆశ్చర్యమేమీలేదుగాని, ఆ సినిమా షూటింగ్ మొదలుకా::నే పరిశ్రమలో గుసగుసలు వినిపించాయి. ఆ నిర్మాత ఎంతో కొంత ఇప్పటికే చేతులు కాల్చుకున్నాడు కదా! అంతటితో ఆగిపోక, మళ్లీ మొదలెట్టడం ఎందుకు డబ్బు దండగ?' అన్నారు కొందరు. మరికొందరు 'అబ్బా! రమేష్ బాబు మరీ అంత లావయిపోయాడు. బుగ్గలు మరీ ఉబ్బిపోయి వున్నాయి. కృష్ణగారి మీద ఎంతో అభిమానం వున్నా అతడిని జనం ఎలా చూస్తారు?' అన్నారు. ఇంకొందరు 'సరుకు అయిపోయిన ఇంద్రజ హీరోయినా?' అన్నారు... సాధారణంగా ఒక సినిమా మొదలయితే ఏవో కొన్ని కామెంట్స్ వినిపించడం సహజమేగానీ, రమేష్‌బాబు సినిమా మీద వినిపించినన్ని కామెంట్స్ మరే సినిమా మీద వినిపించలేదన్నది నిజం.

-జె.వి.బాబు

''ఏమిటే నీవు? ఇంటికి ఎవరు వచ్చినా నీకే కావాలా? ఏదో మా పిన్ని చచ్చిపోయింది. ఆమె ఆస్థికి నన్ను వారసుడిగా వ్రాసింది. అది చెప్పటానికి వచ్చాడు. అయినా ఇవన్నీ నీకెందుకూ? మాట్లాడకుండా లోపలికి పోయి పనిచేసుకో.


నా 10వ క్లాసు పరీక్షలయిన తరువాత అనంతపురంలోని బాబాగారి కాలేజిలో చేర్పించి హాస్టలులో ఉండమన్నారు. శెలవులకు కూడా ఇంటికి రావద్దనేవారు. అలా బి.ఎ. చదివి హైదరాబాదులో జర్నలిజం డిప్లొమా కోర్సు చేశాను.

ఏది చదివినా జీవితంలో భయం జంకూ పోలేదు. ఎడిటర్ సూజన్ కన్నకూతురిలా దగ్గరకు తీసి ఏదయినా వ్రాయమని ప్రోత్సహిస్తోంది.

గడిచిపోయిన జీవితం- ఆ జ్ఞాపకాలతో ఎప్పుడో నిద్రపట్టింది. అయిదు గంటలకే లేచి స్నానం చేసి గదికి తాళంపెట్టి బయిటికి వచ్చాను. నిన్నరాత్రి వచ్చినావిడ ఏగదిలో ఉన్నదో? నన్ను ఆమె చూడకముందే తప్పించుకోవాలని పరుగుపెడుతూ గబగబా మెట్లు దిగి దర్శనానికి హాజరయ్యాను.

మూడు నాలుగువేలమంది ఏ అలజడి లేకుండా ఇంత క్రమశిక్షణతో ఆసీనులవటము ఎంత అద్భుతము? క్రమశిక్షణ అంటే నాలో ఇదివరకున్న వ్యంగ్యానికీ వెటకారానికీ చెంపలు వేసుకున్నాను. అది నా అజ్ఞానం. సంఘజీవనంలో ప్రతి మనిషికీ అదుపు, క్రమశిక్షణ, సమయపాలనము అవసరమని బాబా చెప్పారుకదా! క్రమశిక్షణను అమలుపరచే అధికారులు కఠినంగా ఉండక తప్పదు. వారిని ఎదిరించటము తిరగబడటము తప్పు.

బాబా సమక్షం నాలో వివేకాన్ని మేల్కొలుపుతున్నదా? ఏరి బాబా? ఇంకా తమ భవనంలో నుండి వేదిక దగ్గరకు రాలేదే? బారులు తీర్చిన భక్తుల పక్క నుండి తిరగటములేదే? అదేమిటో? బాబా సమక్షంలో ఉన్నట్టు నాలో అనుభూతి కలుగుతోంది. అసలు ఇక్కడ ఈ జనంలో కూర్చోవటమే బాబా సమక్షంలో ఉండటమన్నమాట. ఈ భావన నాలో స్వతస్సిద్ధంగా కలుగుతోందా లేక ఈ పరిసరాల ప్రేరణతో కలుగుతున్న అనుభవమా? ఏమో నాకు తెలియదు మనస్సు మాత్రం హాయిగా ప్రశాంతంగా ఉంది.




నేను కూర్చున్న చోటినుండి నలుపక్కలా చూశాను. రాత్రి నా తలుపు తట్టిన ఆవిడ ఇటువైపే వస్తోంది. అమ్మో! నాకు హడలు పుట్టింది. ఇంత వ ంందిలో నన్ను పట్టుకొని ఏడుస్తుందేమో? అందరూ ఏమనుకుంటారు?

ఆవిడ భర్త రెండు మూడు రోజులు ఇంటికి రాలేదు. ఆమెకేమీ కబురు చెయ్యలేదు. అయితే ఏడవటమెందుకు? నాకు పెళ్లికాలేదు. ఈ కొంచము దానికి ఎందుకేడుస్తారో తెలియదు. నేను దగ్గరగా చూసింది మా మామయ్య అత్తయ్యల కాపురమే. మామయ్య ఎన్నిరోజులు వెళ్లినా మా అత్తయ్య ఎప్పుడూ ఏడవలేదు. హాయిగా రేడియో పెట్టుకొని సినిమా పాటలు వినేది. ఇంక టీవి అయితే దానిని ఆపడమంటూలేదు. బయట స్నేహితురాళ్లతో సరదాగా గడిపేది. మామయ్యతో పోట్లాడటము తప్ప ఆమె ఏడవటము నేనెప్పుడూ చూడలేదు. మరి ఈవిడేమిటో?!

ఆమె నన్ను ఎక్కడ చూస్తుందోనని భయం పట్టుకొంది. ఒదిగి ఒదిగి ముఖం కనపడకుండా కొంగు నిండా కప్పుకొని తల వంచుకొని కూర్చున్నాను. స్వామి వచ్చారు. అందరి దగ్గరగా తిరిగారు. నేను కూర్చున్న చోటికి రాలేదు. అయితేనేం? నేను ఆయనను చాలా దగ్గరగా చూస్తున్నాను కదా! ఆయన నన్ను చూసి అభయమిచ్చారు. దూరంగా కూర్చుంటేనేం? స్వామి కాళ్లదగ్గర కూర్చొని కాళ్లు పిసికిన వారికి దైవానుభూతి కలగకపోవచ్చును. దగ్గరా దూరమూ అన్న కొలమానము మనసుకుండదు.

ఆరోజల్లా నేను గదికి రాలేదు. మా పక్కనావిడ పట్టుకుంటుందేమో నన్న భయం. కాంటీనులో భోజనం చేసి హాలులోనే స్తంభానికి ఆనుకొని కూర్చున్నాను. ఎన్నో దేశాల నుండి వచ్చిన భక్తులున్నారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా దేశాల నుండి వచ్చారు. యూరపులోని దాదాపు అన్ని దేశాల నుండి వచ్చారు. ఫ్రాన్స్, జర్మనీ, హాలెండు, ఇటలీల నుండి చాలా ఎక్కువమంది వచ్చారు. మలేషియా, శ్రీలంక, ఆస్ట్రేలియా నుండి ఎందరున్నారో? గుండ్రని మంగోలియను ముఖాలతో జపనీయులు, కొరియనులు చూడముచ్చటగా భజన చేస్తున్నారు. ఇంతమందికి ఏదో అన్వేషణ? జీవితంలో ఒచ్చే ఒడుదుడుకులకు మనసుల్లో కలిగే అలజడి. ఆందోళనకు బాబా స్వాంతనమివ్వగలరని నమ్మివచ్చారు. 'గాడ్ లివ్ ఇన్ ఇండియా- పుట్టపర్తి' అని వారి విశ్వాసము. స్వామి దర్శనం కొరకు ఎన్ని ఇబ్బందులు పడతారో? వారు తమ దేశాన్ని వదిలి, సంపాదనను వదులుకొని లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకొని ఈ దేవుని దర్శనార్థము వస్తున్నారు. అనేకులు ఇక్కడే స్థిరపడిపోతున్నారు. తిరిగి వెళ్లిపోయేవారు కూడా ఈ ప్రశాంతతను మనసునిండా నింపుకొని- తప్పకుండా మళ్లీ రావాలన్న సంకల్పంతోనే వెడతారు. స్వామి విశ్రాంతికై లోపలికి వెళ్లిన తరువాత ఆవరణలో జట్లు జట్లుగా ఏర్పడి ఒక కుర్చీమీదనో బల్లమీదనో బాబా ఫోటో పెట్టుకొని భజనలు చేస్తారు. అక్కడ వీచే గాలిలోనే బాబా స్పర్శ ఉంది. ప్రత్యక్షంగా భగవానుడు అక్కడ లేకపోయినా- అక్కడ ఉన్నట్లే భావన. ఆ ప్రభావమే లేక

పోతే అంతమంది మనసుల్లో ఆ అనుభూతి ఎలా కలుగుతుంది? అందుకే ఆయనను భగవానుడంటున్నారు. ఎవరూ ఏ పనినీ ఇంకొకరికి పురమాయించరు. స్వామి సేవ చేయడానికి అందరూ వంతులు పడి తమకు తామే వస్తారు. పని చేసిన తరువాత అలసిపోరు. తృప్తిపడి జన్మ ధన్యమయిందనుకుంటారు.

ఆరోజు రాత్రి తొమ్మిదవుతుండగా వచ్చాను. పక్కనావిడ నన్నెక్కడ పట్టుకుంటుందోనని భయం. భోజనం చేసి వచ్చాను. చప్పుడు కాకుండా తలుపు తోసుకొని లోపలికి వచ్చి తాళంకప్ప ఒకటి చాటుగా తగిలించాను. తలుపు తాళం వేసినట్టు కనపడాలని నా తాపత్రయం. పొద్దున్నించీ తిరిగీ తిరిగీ అలసిపోయానేమో పక్క పరచుకొని- పక్కనావిడనుండి నన్ను నేను రక్షించుకున్నానని నిశ్చింతగా నిద్రపోయాను.

అర్ధరాత్రి- మళ్లీ తలుపుకొట్టిన చప్పుడు. నేను తియ్యదలచుకోలేదు. ఆ చప్పుడికి నిద్రపట్టదు. ఆపకుండా ఎవరో తలుపుకొడుతూనే ఉన్నారు. ఇంకెవరూ? ఆమే అయి ఉంటుంది. అరగంటయినా ఆ చప్పుడు ఆగలేదు. నేను కోపం ఆపుకోలేకపోయాను. ఏమిటీ? ఇలా పీక్కుతినటానికి నేనే దొరికానా? ఈ ఆశ్రమంలో ఎంతమంది లేరు? వార్డెనుగారి దగ్గరకు వెడితే దర్శనం ఇప్పిస్తారో లేక చీవాట్లు వేసి అవతలికి పొమ్మంటారో? ఆమెకు తగిన సమాధానం ఆయనే ఇవ్వగలరు. అదే చెబుదామని తలుపుతీశాను.

ఆవిడే! పక్కనావిడ. విసురుగా తలుపు తోసుకొని వచ్చింది. ''నీవు ఎక్కడికి పోయావే? కంటికి కనపడకుండా ఎక్కడికి పోయావు? నాకు బాబా దర్శనమిప్పిస్తానని- తప్పించుకు పారిపోయావు.

నీవు -నీవు-'' అంటూ రొప్పుతూ నా జుట్టుపట్టుకొని వొంగబెట్టి వీపుమీద పిడిగుద్దులు గుద్దటం మొదలుపెట్టింది. నేను దిమ్మెరపోయాను. నన్ను మాట్లాడనివ్వటంలేదు. ఆపకుండా ఆ చెంప మీదా ఈ చెంప మీద కొడుతూనే ఉంది. ఇంత గందరగోళం జరుగుతున్నా పక్కగదులలోనుండి ఎవ్వరూ బయటికి రాలేదు. కొట్టి కొట్టీ అలసిపోయిందేమో నీరసం వచ్చి కొంత విరామం ఇచ్చింది. ఏం చేయాలా అని నేను ఆలోచిస్తూనే ఉన్నాను. ఆమెకన్నా నేను బలిష్ఠంగా ఉన్నాను. తిరిగి కొట్టి బయిటికి గెంటగలను. కాని అది విజ్ఞత కాదు. ఆమె మనసు గాయపడింది. బాధ- బాధలోంచి కోపమూ ఉద్రేకమూ పుట్టుకొచ్చాయి. పరిష్కార మార్గమాలోచిస్తూ నేను మెల్లగా ఓపిక తెచ్చుకొని ''అమ్మా! బాబాగారు నిన్ను రేపు పిలుచుకు రమ్మన్నారు. ఆమాట నీకు చెబుదామంటే నీవుఎక్కడా కనపడలేదు.'' అని అన్నాను. ఆ మనిషి తేరుకొని ''నిజంగా బాబా నన్ను పిలిచారా? రేపా! చెప్పవేమిటి? అయితే ఎప్పుడూ- రేపటిదాకా ఆగాలా?'' అంటూ మళ్లీ తన ధోరణిలోకి పోతోంది. నా బ్యాగులోనుంచి రెండు నిద్రమాత్రలు తీసి ''ఇది ప్రసాదమమ్మా! బాబాగారు వేసుకోమన్నారు.'' అని ఆమెచేత ఆ మాత్రలు మింగించి మంచినీళ్లిచ్చాను.

''రేపు వస్తాలే'' అంటూ వెళ్లిపోయింది.

ఆ తెల్లవారి అయిదు గంటలకే స్నానం ముగించి నా బ్యాగుతో సహా బయటపడ్డాను. పోలీసుల బారినుండి తప్పించుకుంటున్న దొంగలాగ నక్కి నక్కి హాలు చేరుకున్నాను. సిటీకి వెళ్లి కొన్ని పుస్తకాలు కొని రామకృష్ణ మఠం దర్శించి, బృందావనం చేరుకునేటప్పటికే సాయంత్రం దర్శనం అయిపోయింది. నేనూ, మరి ముగ్గురూ కలిసి టాక్సీలో పర్తికి వెళ్లాలని ఏర్పాటు చేసుకున్నాము.

నా ముందరనుండి నా రూము పక్కనావిడ కనపడింది. నేను పలకరించదలచుకోలేదు. ఆవిడ- నామీద పడి కొట్టి ఏడ్చి గల్లంతు చేసినావిడేనా? ఎనలేని సంతోషంతో ముఖం వెలిగిపోతోంది. పక్కనున్నది భర్త కాబోలు- ఆయనకు నన్ను చూపించి ఏదో చెప్పింది. ఆయన నాదగ్గరగా వచ్చి దండం పెట్టాడు.

''క్షమించండి. మా ఆవిడ మిమ్మలిని చాలా ఇబ్బంది పెట్టింది. నేను ఇంటికి రావటము ఆలశ్యమయితే ఎప్పుడూ గొడవ చేస్తుంది. కాని యింటినీ చివరకు పిల్లను కూడా వొదిలేసి ఇలా వస్తుందని నేనను కోలేదు. మా పక్కవాళ్లు చెబితే ఇక్కడికి పరుగెత్తుకొచ్చాను. మీ దయవల్ల బాబా మమ్మలిని ఆశీర్వదించారు. ఇకనెప్పుడూ పొరపాట్లు చేయకుండా నడుచుకుంటామమ్మా'' అని అన్నాడు. ఆవిడ ఏం చేస్తోందోనని అటు చూశాను. నన్ను ఎరగనట్టే పిల్లవాడితో ఏదో మాట్లాడుతూ అటు తిరిగి నిలబడింది. ''బాగున్నావా అమ్మా!'' అని నేనే పలకరించి టాక్సీ ఎక్కాను.

ఈవిడ కథకంటె వేరే విశేషమేముంటుంది? ''మీ దయవల్ల బాబా ఆశీర్వదించారని'' ఆయన అన్నాడు. నేనేం చేశాను? నా ప్రమేయం లేకపోయినా నేను చేసినట్టు వాళ్లతో చెప్పించటము బాబా పరిహాసమాడుతున్నారా? ఆమెను నేను పిచ్చిదానిగా చూడకుండా ప్రేమమూర్తిగా అర్థం చేసుకొని చిన్నదాన్నయినా నాకు తోచినట్టు అనునయించాను. అది బాబా ఇచ్చిన శక్తికాక మరేమిటి? కాని భగవాన్ ఆమెకు పాదనమస్కారానికి అవకాశమిచ్చి ఆశీర్వదించి, నన్ను చూడనయినా చూడకుండా వెళ్లిపోవటము తలుచుకుంటే మనసు ఒక్కక్షణం, చివుక్కుమంది. దైవ సంకల్పం ముందు మన ఆలోచనలు ఏపాటివి?!

★

## ఆయన



''మొన్న మన కొలీగ్ శ్రీదేవితో లేచి పోదాం రమ్మన్నావటా... వచ్చిందా?''

''ఆc... వచ్చింది!''

''మరి వస్తే ఏ ఊటీనో, కొడైకెనాలో వెళ్లక ఇక్కడున్నావేంటి?''

''ఏం వెళ్లేది?! వెంట వాళ్లాయన్ను కూడా తీసుకు వచ్చింది'' ఊడిన పన్ను భాగాన్ని నాలుకతో అద్దుతూ చెప్పాడు శ్రీను.

-చేతి వెంకటేష్ (గోదావరిఖని)

## తప్పనిసరి

''మీరు సిన్మాఫీల్డ్‌కి రాకపూర్వం ఏం చేద్దామనుకున్నారు?''

''డ్యాక్టర్‌ని అవ్వాలనుకున్నా!!''

''మీరెంతవరకు చదువుకున్నారు?''

''ఆc... టెన్తు రెండుసార్లు తప్పితే... ఇంట్లో తిట్టి చదువు మానిపించేశారు... అందుకే ఈ ఫీల్డులోకి వచ్చిపడ్డా!!...''

## పట్టపురాణి

వినోద యాత్రలో విహరిస్తోన్న మహారాజు దగ్గరికి ఒక వేగులవాడు పరుగున వచ్చి-

''మహారాజా!... ప్రక్క దేశపు యువరాజు మన దేశాన్ని ఆక్రమించి, పట్టపురాణిని బంధించారట!''

''మరేం ఫర్వాలేదు!... మహారాణిని భరించలేక వాడికి తిక్క కుదిరి మనం తిరిగి వెళ్లేసరికి మన రాజ్యం మనకప్పగిస్తాడ్లే!...''

-తరిగొప్పుల వి.ఎల్.ఎన్.మూర్తి (హైదరాబాద్)

